Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

9440662699

# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు
- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com
9440662699

అమరావతి, సంపుట(Vol) : 6 సంచిక (Issue):224, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) సోమవారం, 27-01-2025

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

## రాజ్ భవన్ లో ఎట్ హెూం కార్యక్రమం ఆతిధ్యమిచ్చిన గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్





- గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఎట్ హెూం కార్యక్రమాన్ని రాజ్ భవన్ లో నిర్వహించారు..
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులతో పాటు, న్యాయమూర్తులు, రాష్ట్ర మంత్రులు, ఎంఎల్ఏలు , అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు , ప్రముఖులు ఎట్ హెూం కార్యక్రమానికి హాజరయ్యారు..
- గవర్నర్ స్వయంగా ఆహ్వానితుల ను ఆత్మీయంగా పలకరించారు ..

**రాజధాని వార్తలు, అమరావతి:** 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడ లోని గవర్నర్ నివాసమైన రాజ్ భవన్ లో ఎట్ హెూం కార్యక్రమం ఆదివారం సాయంత్రం నిర్వహించారు... ఎట్ హెూం నిర్వహించడమనేది రిపబ్లిక్ డే రోజు ఆనవాయితీ గా వస్తుంది.. అందులో బాగంగా చేపట్టిన ఎట్ హెూం కు సిఎం చంద్రబాబు నాయుడు తో పాటు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ,మంత్రులు లోకేష్ , పయ్యావుల కేశవ్, అచ్చన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, నారాయణ, నాదెండ్ల మనోహర్, పార్ధసారథి, ఎస్. సవిత, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, చీఫ్ సెక్రటరీ విజయానంద్, డిజిపి ద్వారకా తిరుమల రావు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు,ఎంఎల్ఏ లు యార్లగడ్డ వెంకటరావు,గద్దె రామ్మోహన్, శ్రీరామ్ తాతయ్య, మండలి బుద్ధ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, వెనిగండ్ల రాము, ప్రజా ప్రతినిధులు, సీనియర్ ఐఏఎస్ , ఐపిఎస్ అధికారులు, సిపిఐ రామకృష్ణ, వివిధ పార్టీల ముఖ్య నేతలు ,ఇతర ప్రముఖులు పాల్గొన్నారు...

ఈ సందర్భంగా ఒకరి కొకరు ఆత్మీయంగా పలుకరించుకుంటూ గవర్నర్ ఏర్పాటు చేసిన ఆతిద్యాన్ని స్వీకరించారు..అతిధులు అల్పాహారం, హై టీ ని స్వీకరించి కుశల ప్రశ్నలతో గడిపారు.

## కుంచనపల్లి గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం
### పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

తాడేపల్లి, జనవరి 27: తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు పశువర్ధక శాఖ పశువుల ఆరోగ్య శిబిరం కేంద్రాల భాగంగా సోమవారం ఉదయం కుంచనపల్లి గ్రామంలో పశువు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడేపల్లి మండల టిడిపి అధ్యక్షులు సుబ్బారావు పాల్గొన్నారు. పాడి రైతులకు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమరా సుబ్బారావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రాష్ట్రంలోని పశుపోషకాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ తగిన నిధులు కేటాయిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. పశువుల ఆరోగ్యానికి, ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రిచడానికి పసుపు పోషణ ఖర్చులు తగ్గించడానికి మరియు వారి ఆర్థిక అండను కలగజేయడానికి కూటమి ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగా పశువర్ధన సేవలను పశుపోషకాలను మరింత చేరవ చేయడానికి అన్ని గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించి అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుంచనపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, కుంచనపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మేకల రాజా, డా వై. పద్మావతి D.D తెనాలి, డా" పి శ్రీనివాసరావుణణ, మంగళగిరి, డా" పి. నరేంద్ర రెడ్డి మండల పశు వైద్యాధికారి, దాశెట్టి అరుణ, కొలంటి మహేష్,బొడ్డు మహేంద్ర, మేకల వాసు, కొవ్వూరి సురేష్, తోటకూర ప్రవీణ్, అచ్యుత నాగలక్ష్మి, అమరా లక్ష్మీపార్వతి, కుప్పాల సుజాత, అమ్మిశెట్టి వెంకటరమణ, కుంచనపల్లి గ్రామస్తులు పశు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే విధుల నుంచి తొలగిస్తా...




రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అమరావతి : సత్యసాయి జిల్లా సీకే పల్లి బీసీ హాస్టల్ లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందని ఘటనపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి ఆదేశాలతో బీసీ సంక్షేమశాఖాధికారులు భోజనం సదుపాయం కల్పించారు. హెచ్ డబ్ల్యూవోపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం మంత్రి సవిత కలెక్టర్ తోనూ. బీసీ సంక్షేమ శాఖాధికారులతోనూ ఫోన్లో మాట్లాడారు.

సీకే పల్లి బాలుర హాస్టల్ లో మధ్యాహ్న భోజనం ఎందుకు సమకూర్చలేదని మంత్రి ఆరా తీశారు. హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్య ధోరణి సరికాదని మండిపడ్డారు. తక్షణమే విద్యార్థులకు భోజనం సదుపాయం కల్పించాలని, రాత్రికి కూడా ఎటువంటి లోటూ రానివ్వొద్దని స్పష్టంచేశారు. విద్యార్థులను ఆకలితో బాధపడేలా చేసిన సీకే పల్లి బీసీ బాలుర హాస్టల్ హెచ్ డబ్ల్యూవో నారాయణ స్వామిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఫోన్లో కలెక్టర్ ను మంత్రి సవిత ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖాధికారులు భోజనం సదుపాయం కల్పించారు. హెచ్ డబ్ల్యూవోను విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ టీఎస్ చేతన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఘటనకు సంబంధించి విచారణ చేపట్టి వివరాలు అందివ్వాలన్నారు.

అధికారులపై నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టళ్లలో చేర్పిస్తున్నారని, వారిని కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మంత్రి స్పష్టం చేశారు. హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, సహించేది లేదని, అవసరమైతే అటువంటి హెచ్ డబ్ల్యూవోలను, ఇతర సిబ్బందిని విధుల నుంచి తొలగిస్తామని మంత్రి సవిత హెచ్చరించారు.




ఇన్నర్ రింగ్ రోడ్డుతో కూడిన ప్రతిపాదిత అమరావతి ఔటర్ రింగ్ రోడ్ మ్యాప్

Proposed Amaravati Outer Ring Road Map with Inner Ring road

## ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలిచే నాయకుడు పవన్ కళ్యాణ్

-ఎన్నో సందర్భాల్లో సొంత నిధులతో ప్రజలకు భరోసాగా నిలిచారు
-పవన్ కళ్యాణ్ గారి ఆలోచనలు... చంద్రబాబు నాయుడు విజన్ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
-సోషల్ మీడియాలో కొందరు మూరు లు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు
-విజన్ లేని నాయకుడితో రాష్ట్రానికి చేటు... ఐదేళ్ల వైసీపీ పాలనే అందుకు నిదర్శనం
-అప్పులు భరించలేని స్థాయికి రాష్ట్రం దిగజారింది... నీతి ఆయోగ్ నివేదిక రాష్ట్ర దుస్థితిని తెలియ చెప్పింది
-క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు బీమా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీ.ఏ.సీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

మంగళగిరి: ఈరోజు మంగళగిరి, గౌతమ్ బుద్ధ రోడ్ లోని ఊర్వశి థియేటర్ ఎదురుగా ఉన్న చిల్లపల్లి కళ్యాణ మండపంలో జరిగిన క్రియాశీలక సభ్యత్వం ప్రమాద బీమా చెక్కులు పంపిణీ కార్యక్రమంలో మంత్రివర్యులు మరియు జనసేన పార్టీ PAC ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పాల్గొని బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ , జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో MLC పిడుగు హరిప్రసాద్,ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసన సభ్యులు ఆరవ శ్రీధర్, రాష్ట్ర మాల వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పెదపూడి విజయ్ కుమార్, అనంతపురం, హిందూపురం అర్బన్ డెవలప్ మెంట్ అధారిటీ ఛైర్మన్ టీసీ వరుణ్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణం శివశ్రీనివాస్, పార్టీ పి.ఏ.సి. సభ్యుడు కోన తాతారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, పార్టీ నేతలు గాదె వెంకటేశ్వరరావు, షేక్ రియాజ్, నయూబ్ కమాల్, సయ్యద్ జిలానీ, సుంకర శ్రీనివాస్, చింతా సురేష్, కిరణ్ రాయల్, పగడాల శివపార్వతి, వినూత కోట, బోని పార్వతీనాయుడు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

rajadhanivartalu.com



రాజధాని వార్తలు

## అందుకే మనం చదువుకోవాలి...

విద్య తరగతి గదిని దాటి, వ్యక్తులు, సమాజాలు ఇంకా మొత్తం సమాజాలను ప్రభావితం చేసే విస్తృత శ్రేణి ప్రయోజనాలను ఇవ్వగలదు. చదువుకుంటే మాత్రమే కొన్ని ముఖ్య ప్రయోజనాలు మనకు వస్తాయి.

**1.** వ్యక్తిగత అభివృద్ధి: విద్య వ్యక్తిగత ఇంకా వృత్తిపరమైన వృద్ధికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలతో వ్యక్తులను సన్నద్ధం చేస్తుంది. విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం ఇంకా నిర్ణయం తీసుకునే సామర్థ్యాలను పెంపొందిస్తుంది. చదువు వ్యక్తులకు తమ లక్ష్యాలను సాధించడానికి సాధికారత కల్పించడం ద్వారా ఆత్మగౌరవం ఇంకా విశ్వాసాన్ని పెంచుతుంది.

**2.** ఆర్థిక ప్రయోజనాలు: సగటున, విద్యావంతులైన వ్యక్తులు విద్య లేని వారి కంటే ఎక్కువ సంపాదిస్తారు, ఇది మెరుగైన ఆర్థిక స్థిరత్వానికి దారితీస్తుంది. విద్య విస్తృత శ్రేణి ఉద్యోగ అవకాశాలను పొందటానికి , నిరుద్యోగ సమస్యను తగ్గిస్తుంది. విద్యావంతులైన ప్రజలు ఉత్పాదకత , కొత్త ఆవిష్కరణలను పెంచడం ద్వారా దేశ ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుంది.

**3.** సామాజిక ప్రయోజనాలు: విద్య అందరికీ సమాన అవకాశాలను అందించడం ద్వారా సామాజిక , ఆర్థిక అసమానతలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది వ్యక్తులు వారి సామాజిక స్థితి , జీవన నాణ్యతను మెరుగుపరచుకోవడానికి వీలు కల్పిస్తుంది. విద్యావంతులైన వ్యక్తులు సమాజ , పౌర కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశం ఎక్కువగా ఉంటుంది, అంటే రాజకీయ అవకాశాలు, వ్యాపార అవకాశాలను పొందటానికి దోహదం చేస్తుంది. విద్య తోనే సమాచారం పొందగలరు, ఇది సమాజానికి సహాయం చేయటానికి దోహదం చేస్తుంది.

**4.** ఆరోగ్య ప్రయోజనాలు: విద్య మెరుగైన ఆరోగ్య అవగాహన, ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంపికలకు దారితీస్తుంది. అంటే మనం వ్యాయామం చేస్తే మంచిదని తెలుసుకోవం , మంచి ఆహారం తినటం, సమయానికి నిద్ర పోవటం వంటివి తెలుసుకోవచ్చు.
ఆరోగ్య సంరక్షణ , ఆరోగ్యకరమైన జీవన పరిస్థితులకు మెరుగైన ప్రాప్యత కారణంగా విద్యావంతులైన వ్యక్తులు ఎక్కువ కాలం జీవిస్తారు.
విద్యావంతులైన తల్లులు తమ పిల్లలకు సరైన ఆరోగ్య సంరక్షణ లభించేలా చూసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది, ఇది పిల్లల మరణాల రేటును తగ్గిస్తుంది.

**5.** సాంస్కృతిక ప్రయోజనాలు: విద్య వివిధ సంస్కృతుల అవగాహన , ప్రశంసలను ప్రోత్సహిస్తుంది, సహనం, వైవిధ్యాన్ని పెంపొందిస్తుంది.
ఇది సాంస్కృతిక వారసత్వం , విలువల పరిరక్షణలో సహాయపడుతుంది.

**6.** సాంకేతిక, శాస్త్రీయ పురోగతి: విద్య సృజనాత్మకత, ఆవిష్కరణలను పెంపొందించడం ద్వారా సాంకేతిక శాస్త్రీయ పురోగతిని పొందవచ్చు.
విద్యావంతులైన వ్యక్తులు కొత్త సాంకేతికతలు, కంపెనీలను నడపడం బాగా చేయవచ్చు.

**7.** పర్యావరణ ప్రయోజనాలు: విద్య పర్యావరణ సమస్యలపై అవగాహనను ప్రోత్సహిస్తుంది. విద్యావంతులైన వ్యక్తులు పర్యావరణాన్ని రక్షించే పరిరక్షణ ప్రయత్నాలలో , మద్దతు విధానాలలో పాల్గొనే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

**8.** ప్రపంచ ప్రయోజనాలు:విద్య వివిధ ప్రజా సమూహాల మధ్య అవగాహన , సహకారాన్ని ప్రోత్సహిస్తుంది, ప్రపంచ శాంతి , స్థిరత్వానికి దోహదం చేస్తుంది.ఇది ప్రపంచ పౌరసత్వం , బాధ్యతను పెంపొందిస్తుంది. పేదరికం, వాతావరణ మార్పు, అసమానత వంటి ప్రపంచ సవాళ్లకు దోహదపడేలా వ్యక్తులను ప్రోత్సహిస్తుంది.

**9.** సాధికారత: విద్య అనేది మహిళలు , బాలికలను శక్తివంతం చేయడానికి శక్తివంతమైన సాధనం, ఇది ఎక్కువ లింగ సమానత్వానికి దారితీస్తుంది. ఇది మానవ హక్కులపై అవగాహనను ప్రోత్సహిస్తుంది. ఇది మరింత న్యాయమైన, సమానమైన సమాజాలకు దారితీస్తుంది.

**10.** జీవితాంతం నేర్చుకోవడం: విద్య నేర్చుకోవడం పట్ల ప్రేమను కలిగిస్తుంది , జీవితాంతం నేర్చుకోవడం , స్వీయ-అభివృద్ధిని కొనసాగించడానికి వ్యక్తులను ప్రోత్సహిస్తుంది.వేగంగా మారుతున్న ప్రపంచంలో, విద్య వ్యక్తులు కొత్త సవాళ్లు , అవకాశాలకు అనుగుణంగా ఉండటానికి సహాయపడుతుంది.

విద్య అనేది ఒక ప్రాథమిక మానవ హక్కు , దీంతో వ్యక్తిగత, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సహాయం చేస్తుంది. ఇది మన జీవితాలను, మన ప్రజలను, మన గ్రామాన్ని , మన దేశాన్ని, ప్రపంచాన్ని విస్తృతంగా మార్చే శక్తిని మీకు ఇస్తుంది. అందుకే మనం చదువుకోవాలి.

rajadhanivartalu.com

# పోలీసింగ్ సేవలు...

- **విజయవాడ లో వున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు రాష్ట్రం మొత్తం వుండాలి :ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**
- **ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సురక్షా కమిటీలు ఏర్పాటు**




విజయవాడ : విజయవాడ లో వున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు రాష్ట్రం మొత్తం వుండాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ లో జరిగిన సురక్ష ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపి కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హెూంమంత్రి వంగలపూడి అనిత, ఎంపి కేశినేని శివనాథ్ కలిసి సురక్ష కమిటీలను ప్రారంభించారు. ఎంపీ కేశినేని శివ నాథ్,పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు సురక్ష కోర్ కమిటీ సభ్యులను సత్కరించారు. ఈగల్ వెహికల్స్ ను కూడా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రారంభించారు

అలాగే సురక్ష కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర హెూం మినిస్టర్ అనిత, డి.జి. పి ద్వారక తిరుమలరావు, , ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్,వసంత కృష్ణ ప్రసాద్, శ్రీరాం రాజగోపాల్ తాతాయ్య, కొలికపూడి శ్రీనివాస రావు, సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్, ,విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు లతో కలిసి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడలో ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు బాగా అమలు చేస్తున్నారని, ఈసేవలు రాష్ట్ర వ్యాప్తంగా వుండాలని ఆకాంక్షించారు. సిపి రాజశేఖర్ బాబు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సమర్ధవంతంగా పనిచేస్తూ....ప్రజల మన్ననలు అందుకున్నారని కొనియడారు. వరదల సమయంలో సిపి రాజశేఖర్ ఆధ్వర్యంలో విజయవాడ పోలీసులు ప్రజలకు అనేక సేవలందంచారన్నారు.

గత పోలీస్ కమిషనర్ నగరంలో ఏదోక సమస్య సృష్టించేవాడు. కానీ ప్రస్తుతం వున్న కమిషనర్ రాజశేఖర్ బాబు ఏ సమస్యనైనా ప్రజాప్రతినిధుల సహకారంతో పరిష్కరిస్తూ, సమన్వయంతో ముందుకు సాగుతున్నాడన్నారు. ఎన్టీఆర్ జిల్లా లోని ప్రజాప్రతినిధుల సహకారం కమిషనర్ రాజశేఖర్ బాబుకి వుంటుందన్నారు. రాష్ట్రంలోని ఏ జిల్లాలో లేని విధంగా ఒక్క ఎన్టీఆర్ జిల్లాలోనే అన్ని పోలీస్ స్టేషన్స్ డ్రోన్స్ కలిగి వుండటం ఎంతో గర్వంగా వుందన్నారు. అలాగే ఎన్టీఆర్ కమిషనరేట్ పిలుపు అందుకుని జిల్లాలోని వ్యాపారవేత్తలు 1100 సిసి కెమెరాలకు సహకారంతో అందించటం ఆనందంగా వుందన్నారు.

రాజధాని ప్రాంతంలో వున్న విజయవాడ నగరంలో పోలీసులకు పని భారం బాగా పెరిగిందని, పోలీస్ శాఖకి కావాల్సిన సిబ్బందిని, వాహనాలను అందించాలని హెూంమంత్రి అనిత ను ఎంపి కేశినేని శివనాథ్ కోరారు. అలాగే విజయవాడ వన్ టౌన్ లో పోలీస్ క్వార్టర్స్ బాగుచేయించటంతో పాటు , పాతబడిన పోలీస్ స్టేషన్స్ భవనాలను ఆధునీకరించాలని ఎంపి కేశినేని శివనాథ్ అడిగారు.

rajadhanivartalu.com

## జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించిన ముఖ్య కార్యదర్శి ఎంకె మీనా

**జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించిన ముఖ్య కార్యదర్శి ఎంకె మీనా**

అమరావతి,24 జనవరి: ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు భారత ఎన్నికల సంఘం ప్రతి ఏటా జనవరి 25వ తేదీన దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోంది.ఈనెల 25వ తేదీ రాష్ట్ర సచివాలయానికి సెలవు దినమైనందున ఒకరోజు ముందుగానే ఈ15వ జాతీయ ఓటర్ల దినోత్సవ ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని శుక్రవారం రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు వద్ద సచివాలయ ఉద్యోగులతో సాధారణ పరిపాలన శాఖ(పొలిటికల్)ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.ఈసందర్భంగా ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూలస్థంభం ఓటని భారత దేశ పౌరులుగా మరియు ఓటరుగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు.

గత ఎన్నికల్లో దేశంలోనే అత్యధికంగా రాష్ట్రంలో 80 శాతానికి పైగా ఓటింగ్ శాతం నమోదై రికార్డు సృష్టించడం జరిగిందని గుర్తు మీనా ఈసందర్భంగా గుర్తు చేశారు.దేశ ఓటింగ్ వ్యవస్థ అంతటినీ ప్రజాస్వామ్య బద్ధంగా భారత ఎన్నికల సంఘం నిర్వహింస్తుందని ఆప్రక్రియలో భాగంగానే ఓటర్లందరిలో ఓటు హక్కు వినియోగంపై అవగాహనను పెంపొందించే లక్ష్యంతో ప్రతి ఏటా జనవరి 25వ తేదీన దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించు కున్న సీనియర్ ఓటర్లను సత్కరించు కోవడం జరుగుతుందని తెలిపారు.అంతేగాక ఓటు హక్కు వినియోగ ఆవశ్యకతపై ప్రజల్లో చైతన్యం తీసుకవచ్చే వారిని కూడా ప్రత్యేకంగా సత్కరించడం వంటి చర్యలు తీసుకుంటారని ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా పేర్కొన్నారు.

అంతకు ముందు ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా కార్యక్రమంలో పాల్గొన్న అందరితో భారత దేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో,మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను,స్వేచ్ఛాయుత,నిష్పక్షపాత,ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం,జాతి,కులం,వర్గం,భాష లేదాఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నామని ప్రతిజ్ఞ చేయించారు.

ఈజాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ కార్యక్రమంలో సచివాలయ సాధారణ పరిపాలన శాఖ డిఎస్(జనరల్)కాళీ కుమార్,సచివాలయ ముఖ్య భద్రతాధికారి మల్లిఖార్జున, సచివాలయ సాధారణ పరిపాలన శాఖకు చెందిన పలువురు అధికారులు,ఉద్యోగులు,ఇతర విభాగాల అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.




# పీ4 విధానంలో రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధి

**పీ4 విధానంలో రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధి చేపడుతున్నామన్న మంత్రి కందుల దుర్గేష్**

**రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా టూరిజం కాన్ క్లేవ్ లు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని వెల్లడి**

**27 జనవరి, 2025 న విశాఖ నోవాటెల్ హెూటల్ లో ఉదయం 10 గం.లకు టూరిజం కాన్ క్లేవ్ నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల ఇన్వెస్టర్లు హాజరుకావాలని పిలుపునిచ్చిన మంత్రి దుర్గేష్**

**ఫిబ్రవరిలో తిరుపతిలో మరో టూరిజం కాన్ క్లేవ్ నిర్వహిస్తామని స్పష్టం చేసిన మంత్రి దుర్గేష్**

**అమరావతి రాజధానిలో రివర్ ఫ్రంట్ ను పర్యాటక అభివృద్ధికి కేటాయించేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేసినందుకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి దుర్గేష్.. రూ.500 కోట్లతో భారీ పర్యాటక ప్రాజెక్టుకు శ్రీకారం చుడతామన్న మంత్రి దుర్గేష్**

**గోదావరి పుష్కరాల నాటికి అఖండ గోదావరి ప్రాజెక్టు పూర్తికి చర్యలు.. పర్యాటక శోభ సంతరించుకోనున్న రాజమహేంద్రవరం పుష్కర ఘాట్ లు**

**మరో రెండు మూడు రోజుల్లో అఖండ గోదావరి ప్రాజెక్టు టెండర్లకు పిలుపునిస్తామన్న మంత్రి దుర్గేష్**

**సింగిల్ విండో విధానంలో ఇన్వెస్టర్లకు త్వరితగతిన అనుమతులు ఇస్తామన్న మంత్రి దుర్గేష్**

**ఆసక్తిగల ఇన్వెస్టర్లు సరైన ప్రతిపాదనలతో టూరిజం కాన్ క్లేవ్ లకు రావాలని ఆహ్వానం**

**త్వరలో నూతన ఫిల్మ్ పాలసీ తెచ్చే దిశగా చర్యలు చేపట్టామన్న మంత్రి దుర్గేష్**

**రాబోయే 5 ఏళ్ల కాలంలో పర్యాటక రంగంలో ఏపీని అగ్రగామిగా నిలబెడతామని ధీమా వ్యక్తం చేసిన మంత్రి కందుల దుర్గేష్**

**రాజధాని వార్తలు,** రాజమహేంద్రవరం: పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్ నర్ షిప్ విధానంలో రాష్ట్ర పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం రాజమహేంద్రవరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి దుర్గేష్ కూటమి ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను క్షుణ్ణంగా వివరించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా టూరిజం సర్క్యూట్ లు, యాంకర్ హబ్ లు తదితర విభిన్న కార్యక్రమాలు, పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటకాన్ని వృద్ధి చేసే క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు పీ4 విధానంలో ముందుకు వెళు న్నామన్నారు. ఈ నేపథ్యంలో 27 జనవరి, 2024న విశాఖపట్నంలోని నోవాటెల్ హెూటల్ లో ఉదయం 10 గంటలకు రీజినల్ టూరిజం ఇన్వెస్టర్స్ ఎంగేజ్ మెంట్ నిర్వహిస్తున్నామన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతం పాత 5 జిల్లాలకు సంబంధించిన పర్యాటక ప్రాజెక్టులు చేపట్టే ఆసక్తి ఉన్న వారు పాల్గొనేందుకు అవకాశం ఉ ఒదన్నారు. ఇప్పటికే 150 మంది ఇన్వెస్టర్లకు ఆహ్వానం పంపించామన్నారు. మధ్యాహ్నం నుండి ఉత్తరాంధ్ర ప్రాంత శాసనసభ్యులందరూ, ఇతర నాయకులు వారి వారి ప్రాంతాల్లో చేపట్టాల్సిన ప్రాజెక్టుల వివరాలను తెలుసుకునేందుకు, ప్రతిపాదనలు స్వీకరించేందుకు సమావేశం ఏర్పాటుచేశామన్నారు. సాయంత్రం ఇన్వెస్టర్లతో విడివిడిగా ఒక్కొక్కరితో మాట్లాడుతామన్నారు.. వారి ఆసక్తులను వింటామన్నారు. సిద్ధంగా ఉ న్న ప్రాజెక్టులను పరిశీలించి దాదాపు 15 మందితో ఎంవోయూ చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

ఇప్పటికే డిసెంబర్, 2024లో విజయవాడలో హెూటల్ వివంతలో టూరిజం సమ్మిట్ ఏర్పాటు చేసి దాదాపు 200 మంది ఇన్వెస్టర్ల నుండి ప్రతిపాదనలు స్వీకరించామన్నారు. కొన్ని కార్యక్రమాలను అమల్లోకి తీసుకురావడం జరిగిందన్నారు.

త్వరలోనే ఫిబ్రవరిలో టూరిజం ఇన్వెస్టర్ సమ్మిట్ ఏర్పాటు చేస్తామన్నారు. సమ్మిట్ ల ద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెందడానికి గల అవకాశాలను వివరిస్తామన్నారు. ఇన్వెస్టర్లు సరైన ప్రతిపాదనలతో వస్తే ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ల్యాండ్ పాలసీలు అందుబాటులో ఉంటే ఇవ్వడం లేదంటే ఇన్వెస్టర్ల వద్దే ల్యాండ్ ఉంటే వాటికి సింగిల్ విండో విధానంలో రాయితీలు కల్పిస్తామన్నారు.

**పెట్టుబడులకు ముందుకొచ్చిన తాజ్, ఒబెరాయ్, మేఫేర్, ఐఆర్ సీటీసీ: మంత్రి దుర్గేష్**

తాజ్, ఒబెరాయ్, మేఫేర్, ఐఆర్ సీటీసీ తదితర సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయన్నారు. ఐఆర్ సీటీసీ తో ఇప్పటికే ఎంవోయూ కుదుర్చుకున్నామన్నారు. ఒబెరాయ్ సంస్థ రాష్ట్రంలో ఐదు ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని గుర్తుచేశారు. ఇప్పటికే పిచ్చుక లంక ప్రాంతాన్ని సందర్శించారని తెలిపారు. బోర్డు మీటింగ్ అనంతరం ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు వారు ముందుకొస్తారని వివరించారు.

**త్వరలోనే మారేడుమిల్లి ఉత్సవ్ : మంత్రి దుర్గేష్**

తొలుత మారేడుమిల్లి ఉత్సవ్ ప్రారంభించి స్థానికంగా ఉన్న అవకాశాలను ఇన్వెస్టర్లకు తెలిపి తద్వారా మారేడుమిల్లి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. రంపచోడవరం, మారేడుమిల్లిలు అటవీ ప్రాంతాలని అక్కడ అభివృద్ధి చేయాలంటే ఆయా శాఖల అనుమతులు తప్పనిసరి కావడంతో ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అటవీ, దేవాదాయ, పర్యాటక శాఖలతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారని తద్వారా పర్యాటకాభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు ఉ ఒడవన్నారు.
అరకు సమీపంలోని ట్రైడా ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు అటవీ శాఖతో సమస్య వస్తే ఉప ముఖ్యమంత్రి,అటవీ శాఖామాత్యులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా సబ్ కమిటీలో చర్చించి సంబంధిత ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు క్లియరెన్స్ ఇప్పించారన్నారు. ఈ క్రమంలో ప్రాజెక్టును పట్టాలెక్కించామన్నారు.

**పర్యాటకుల భద్రతే మా ప్రాధాన్యత: మంత్రి దుర్గేష్**

గతంలో జరిగిన ఘటనల దృష్ట్యా పాపికొండల టూర్ విషయంలో భద్రతా ప్రమాణాల విషయంలో కఠిన చర్యలు తీసుకున్నామన్నారు. పాపికొండలు యాత్రను మరింత మెరుగుపర్చనున్నామన్నారు.. పర్యాటకుల భద్రత తమ తొలి ప్రాధాన్యమన్నారు..

**ప్రపంచవ్యాప్తంగా టూరిజం కాన్ క్లేవ్ లు ఏర్పాటుకు సన్నాహాలు: మంత్రి కందుల దుర్గేష్**

రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా టూరిజం కాన్ క్లేవ్ లు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇప్పటికే విజయవాడలోని నోవాటెల్ హెూటల్ లో గతేడాది ఆంధ్రప్రదేశ్, వియత్నాం టూరిజం కాన్ క్లేవ్ జరిగిందని, మలేషియా, కెనాడా దేశాల నుండి ఇన్వెస్టర్లు వచ్చారని గుర్తుచేశారు.. రాబోయే రోజుల్లో ఏపీ టూరిజం శాఖతో సమన్వయం చేసుకొని ప్రాజెక్టులు చేపట్టాలని ఆసక్తిగా ఉన్నారన్నారు. ఇతర దేశాల్లో కూడా టూరిజం కాన్ క్లేవ్ లు నిర్వహించి రాష్ట్ర పర్యాటక వృద్ధికి పెట్టుబడులు తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. రాబోయే 5 ఏళ్ల కాలంలో పర్యాటక రంగంలో ఏపీని అగ్రగ్రామిగా నిలబెట్టి తీరుతామన్నారు.

**పర్యాటక రాజధానిగా అమరావతి: మంత్రి దుర్గేష్**

అమరావతి రాజధాని ప్రాంతంలో రివర్ ఫ్రంట్ ను పర్యాటక అభివృద్ధికి కేటాయించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుముఖత వ్యక్తం చేశారని, ఇందుకు సీఎంకు మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిలో రూ.500 కోట్లతో భారీ పర్యాటక ప్రాజెక్టుకు శ్రీకారం చుడతామన్నారు.

**టూరిజం సర్క్యూట్ లు, యాంకర్ హబ్ లకు కేంద్రంగా ఏపీ: మంత్రి దుర్గేష్**

రాష్ట్రంలో టెంపుల్ టూరిజం మాత్రమే అధికంగా ఉందని త్వరలోనే అడ్వెంచర్, ఎకో, వెల్ నెస్, హెరిటేజ్, రిలీజియస్, అగ్రి, మెడికల్, క్రూయిజ్, బీచ్, టెంట్ టూరిజంలను వృద్ధి చేసేలా టూరిజం సర్క్యూట్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో పురాతన మండువా లోగిళ్లను అద్దెకు తీసుకుని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి రిలీజియస్ టూరిజం దిశగా అడుగులు వేస్తామన్నారు.

**సింగిల్ విండో విధానంలో పర్యాటక ప్రాజెక్టులకు అనుమతులు: మంత్రి దుర్గేష్**

ఇన్వెస్టర్ల ఆసక్తిని తెలుసుకొని ఆ దిశగా కూడా ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని మంత్రి దుర్గేష్ తెలిపారు. అనుమతులు సైతం సింగిల్ విండో విధానంలో త్వరితగతిన ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

**అఖండ గోదావరి ప్రాజెక్టుకు త్వరలోనే టెండర్లు : మంత్రి దుర్గేష్**

కేంద్ర ప్రభుత్వ శాస్కి స్కీమ్ ద్వారా మంజూరైన రూ. 177 కోట్లతో అఖండగోదావరి, గండికోటలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా పర్యాటక కేంద్రమైన రాజమహేంద్రరంలో రూ.98 కోట్లతో అఖండ గోదావరి ప్రాజెక్టును చేపట్టామన్నారు. రెండు మూడు రోజుల్లో టెండర్లు పిలిచి పనులు పట్టాలెక్కిస్తామన్నారు. అందులో భాగంగా పూర్తిగా అధ్యాత్మిక వాతావరణం తలపించేలా పుష్కర్ ఘాట్ ను అధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు.. నిడదవోలు కెనాల్ ను ఆధునీకీకరించి ఒకవైపు రెస్టారెంట్లు, మరోవైపు రిసార్ట్స్ లతో అభివృద్ధి చేస్తామన్నారు. అదే విధంగా ప్రఖ్యాతిగాంచిన కోట సత్తెమ్మ ఆలయాన్ని ఆధునీకీకరించి వసతి సౌకర్యాలు పెంచి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

ప్రధానంగా ప్రతిష్టాత్మక హేవలాక్ వంతెనను ఆధునికీకరిస్తాం..2.7 కి.మీ వంతెనపై ఒక్కొక్కటి 48 మీటర్ల విస్తీర్ణంలో 57 స్పాన్ లకు గానూ 18 స్పాన్స్ పై పర్యాటక కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. అన్ని ఘాట్లను కలిపేలా బోటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. కడియం నర్సరీని మరింత అభివృద్ధి చేయనున్నామన్నారు. పర్యాటకులకు మధురానుభూతిని కల్పించేందుకు థీమాటిక్ జోన్ లు, వాటర్ స్పోర్ట్స్ లు, క్యాస్కేడింగ్ ఫౌంటెన్ డిజైన్లు, లైట్ అండ్ సౌండ్ షోలు, జలపాతాలు, గాజు వంతెనలు , ట్రెజర్ హంట్స్, వీడియో గేమ్స్, ఇంటరాక్టివ్ ఫన్, గేమింగ్ జోన్ లు ఏర్పాటుచేస్తామన్నారు. అంతేగాక ప్లానిటోరియం స్పేస్ థీమ్, క్రాఫ్ట్ బజారులు, హ్యాంగింగ్ గార్డెన్ లు, హాలో గ్రామ్ జూ, ఏఐ టెక్నాలజీతో టైమ్ ట్రావెల్, రైల్ మ్యూజియం, ఆక్వేరియం టన్నెల్, బఫర్ స్పేస్ లు, టాయ్ ట్రైన్ ఏర్పాటు చేయనున్నామన్నారు. బ్రిడ్జిలంక ఐల్యాండ్ లో ఈవెంట్ స్పేస్ లు ఏర్పాటు చేసి తపోవనం పేరుతో అభివృద్ధి చేస్తామన్నారు.

**చారిత్రక ప్రాశస్త్యం దెబ్బతినకుండా గండికోట అభివృద్ధి: మంత్రి కందుల దుర్గేష్**

చరిత్రాత్మకమైన గండికోటను అద్భుత రీతిలో తీర్చిదిద్దనున్నామన్నారు. చారిత్రక ప్రాశస్త్యం కోల్పోకుండా గండికోటను పూర్తిగా ఆధునికీకరించి, వసతి కల్పనతో పాటు సహజ ప్రకృతి సౌందర్యాలను తిలకించే విధంగా ఏర్పాట్లు చేయనున్నామన్నారు. టెండర్లు ఇప్పటికే పిలిచామన్నారు.

అదే విదంగా కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో రూ. 100 కోట్లతో సూర్యలంక బీచ్ ను మరింత సుందరంగా అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇప్పటికే డీపీఆర్ లు కేంద్రానికి పంపించామన్నారు. అన్నవరంలో రూ.25 కోట్లతో ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరై టెండర్లు పిలవడం జరిగిందన్నారు. అహెూబిలం, నాగార్జున సాగర్ దగ్గర ఒక్కొక్కటి రూ.25 కోట్లకు ప్రతిపాదనలు పంపించామన్నారు.

స్వదేశీ దర్శన్ 2 క్రింద ఈ ప్రాజెక్టులకు డీపీఆర్ లు పంపించామని కేంద్రం వెంటనే ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు. అనంతరం కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను ఢిల్లీలో ఒకసారి కలిశానని, బెంగుళూరులో జరిగిన కాన్ క్లేవ్ లో మళ్లీ కలిసి ఏపీ ప్రాజెక్టులను ఆయన దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. ఆయన సంపూర్ణ సహకారంతో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాన్నిహిత్యంతో అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేశారన్నారు.

**పరిశ్రమకు ఇచ్చే రాయితీలన్నీ పర్యాటకానికి కూడా వర్తింపు : మంత్రి కందుల దుర్గేష్**

టూరిజంకు పరిశ్రమ హెూదా కల్పించడం,జీఎస్టీ, విద్యుత్ ఛార్జీలు తదితర పరిశ్రమలకు ఇచ్చే అన్ని రాయితీలు ఇస్తుండటంతో వందల సంఖ్యలో పర్యాటక పెట్టుబడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. నూతన పర్యాటక పాలసీ 2025 -29 తీసుకువచ్చామని తద్వారా పర్యాటక కేంద్రాలను యాంకర్ హబ్ లుగా మార్చాలన్నది ప్రభుత్వ ఉ ద్దేశమన్నారు. ఒక రోజు కోసం వచ్చే పర్యాటకులు కనీసం 3 -5 రోజులు పర్యాటక ప్రాంతంలో గడిపేలా తద్వారా ఆదాయం వచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

ఉదాహరణకు సింహాచలం లక్ష్మీ నర్సింహ్మాస్వామి దర్శనానికి వచ్చే పర్యాటకుడు సమీపంలోని బ్లూఫాగ్ సర్టిఫికెట్ పొందిన రుషికొండ బీచ్ ను సందర్శించేలా, అరకు వ్యాలీ సందర్శించేలా టూరిజం సర్క్యూట్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే బొర్రా గుహల ఆధునికీకరణకు నిధులు మంజూరు అయ్యాయయన్నారు. అదే విధంగా శ్రీశైలం వచ్చే పర్యాటకుడు స్థానికంగా ఉండే రోప్ వే, టైగర్ రిజర్వ్, వాటర్ ఫాల్ చూసే విధంగా, వసతి కోసం రిసార్ట్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**గడిచిన ఐదు ఏళ్లలో కుంటుపడిన పర్యాటకాభివృద్ధిని పట్టాలెక్కిస్తున్న కూటమి ప్రభుత్వం: మంత్రి కందుల దుర్గేష్**

గడిచిన ఐదు ఏళ్లలో కుంటుపడిన పర్యాటకాభివృద్ధిని కూటమి ప్రభుత్వం పట్టాలెక్కిస్తుందని మంత్రి దుర్గేష్ తెలిపారు. పర్యాటక శాఖ మంత్రిగా శాఖతో సమన్వయం చేసుకుంటూ పర్యాటకాన్ని పరుగులు పెట్టించేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నానన్నారు. పర్యాటక అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.


Visit at
rajadhanivartalu.com

## విజయసాయిరెడ్డి రాజీనామాపై స్పందించిన వైయస్ఆర్‌సీపీ

**రాజధాని వార్తలు, తాడేపల్లి: విజయసాయిరెడ్డి రాజీనామాపై వైయస్ఆర్‌సీపీ స్పందించింది. "మేము మీ నిర్ణయాన్ని ఆమోదించనప్పటికీ, మీ నిర్ణయాన్ని గౌరవిస్తాము. మా పార్టీ ఆవిర్భావం నుంచి మీరు మా పార్టీకి బలమైన మూలస్తంభాలలో ఒకరిగా ఉ న్నారు. కష్టాలు, విజయాలు రెండింటిలోనూ మీరు మాతో నిలబడే ఉ న్నారు. ఇప్పుడు పార్టీ నుండి వైదొలగాలనే మీ నిర్ణయాన్ని మేము గౌరవిస్తాము" అని వైయస్ఆర్‌సీపీ పేర్కొంది.**

**"హార్టికల్చర్‌లో మీ అభిరుచిని కొనసాగించడానికి.. రాజకీయాల నుండి వైదొలగాలనే మీ నిర్ణయానికి మేము గౌరవిస్తున్నాము. పార్టీకి మీరు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. భవిష్యత్తులో మీకు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నాము" అని వైయస్ఆర్‌సీపీ ట్వీట్** చేసింది.

### పార్టీ నుంచి ఎవరు వెళ్లినా నష్టమేమీ లేదు



– వైయస్ఆర్‌సీపీ మాజీ ఎంపీ వంగా గీత

**రాజధాని వార్తలు** కాకినాడ: వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజాదరణ కలిగిన నాయకుడు అని పార్టీ మాజీ ఎంపీ వంగా గీతా అన్నారు. పార్టీ నుంచి ఎవరు వెళ్లినా నష్టమేమీ లేదన్నారు. ఇదే సమయంలో విజయసాయి రెడ్డి రాజీనామా బాధాకరమని అన్నారు. పార్టీ నుంచి ఎవరూ వెళ్లిపోయినా వారి లోటు తీర్చలేము అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వంగా గీతా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విజయసాయి రెడ్డి రాజీనామా బాధాకరం. పార్టీలో ముఖ్యమైన, కీలకమైన వ్యక్తి విజయసాయి రెడ్డి. పార్టీ నుండి ఎవరూ వెళ్ళినా.. వారి లోటు తీర్చలేము. పార్టీ నుండి ఎవరూ బయటకు వెళ్ళినా వైయస్ఆర్‌సీపీ కొనసాగుతుంది. పార్టీ అధినేత వైయస్ జగన్ చాలా దృఢమైన నాయకుడు. ప్రజాదరణ ఉన్న వ్యక్తి. అధికార మార్పిడి జరిగినప్పుడు ఆయా పార్టీల నుండి వ్యక్తులు బయటకు వెళ్ళడం.. మరి కొందరు చేరడం నిరంతర ప్రక్రియ. ఇది కొనసాగుతూనే ఉంటుంది. పార్టీ అధినేత నడిచే విధానంపై పార్టీ ఉనికి ఉంటుంది. వైయస్ జగన్‌పై మాకు సంపూర్ణ విశ్వాసం ఉంది అంటూ కామెంట్స్ చేశారు.

ఇదే విషయమై అంతకుముందు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ – మాట్లాడుతూ..

'విజయసాయి రెడ్డి రాజీనామా గురించి ఆయనే చెప్పారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నానని మాట్లాడారు. తన లాంటి వారిని వెయ్యి మందిని వైయస్ జగన్ తయారు చేయగలరని విజయసాయిరెడ్డి చెప్పారు. పార్టీ మారే వారిని వద్దని చెబుతాము.. అలాంటి వారిని ఆపలేం కదా?. నాయకులను ఏ విధంగా తయారు చేయాలో వైయస్ జగన్‌కు తెలుసు అంటూ కామెంట్స్ చేశారు.

## రాజ్యాంగాన్ని బలపరుద్దామని ప్రతిజ్ఞ చేద్దాం

**రిపబ్లికే డే శుభాకాంక్షలు తెలిపిన వైయస్ జగన్**

**రాజధాని వార్తలు, తాడేపల్లి: భారతదేశ గొప్పతనాన్ని తెలియజేసే రాజ్యాంగాన్ని బలపరుద్దామని ప్రతిజ్ఞ చేద్దాం మంటూ వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలుగు ప్రజలకు ఆయన తెలిపారు. ఈ క్రమంలో దేశంలో రిపబ్లిక్ డే వేడుకలు భిన్నత్వంలో ఏకత్వ బలాన్ని చాటి చెప్తాయని తెలిపారు.**

**వైయస్ జగన్ ట్విట్టర్ వేదికగా.. తెలుగు ప్రజలకు గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్.. 'రిపబ్లిక్ డే వేడుకలు భిన్నత్వంలో ఏకత్వ బలాన్ని చాటి చెబుతాయి. ఈ వేడుకలు సాంస్కృతిక**



వైవిధ్యానికి అద్దం పడుతాయి. భారతదేశ గొప్పతనాన్ని తెలియజేసే రాజ్యాంగాన్ని బలపరుద్దామని ప్రతిజ్ఞ చేద్దాం' అంటూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ట్వీట్ చేశారు.

rajadhanivartalu.com

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు,
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam,
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం
- Hotel Ilapuram, Vijayawada
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్
- Insurence needs for NRI's
- Hareesh Video Shooting
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎఫ్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్కు 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లూబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్,
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి
- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699


## "తల్లి మనసు" చిత్రానికి వినోదపుపన్ను మినహాయింపు ఇవ్వాలి : ఆర్. నారాయణమూర్తి



"తల్లి మనసు" చిత్రానికి ప్రభుత్వం వినోదపుపన్ను మినహాయింపు ఇవ్వాలని ప్రముఖ నటుడు, దర్శకనిర్మాత ఆర్. నారాయణ మూర్తి అభిలషించారు. రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులుగా ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై సీనియర్ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ తొలిసారి నిర్మాతగా మారి, నిర్మించిన చిత్రమిది. పూర్వాశ్రమంలో దర్శకత్వ శాఖలో పనిచేసి, అనుభవం గడించిన వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమైన ఈ చిత్రం ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. కాగా తెలుగు సినీ డైరెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ చిత్రం యూనిట్ కు అభినందన సత్కారం జరిగింది. ఈ సందర్భంగా దర్శకుల అసోసియేషన్ కు ఈ చిత్రం ప్రదర్శనను హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో ఏర్పాటు చేశారు.

చిత్రాన్ని తిలకించిన అనంతరం ఆర్. నారాయణమూర్తి మాట్లాడుతూ%ొ% "ధూమపానం, మద్యపానం హానికరమని తెలియజేసేందుకు ప్రకటనల కోసం ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తుంటాయి. అవయవదానం విశిష్టతను సైతం ప్రభుత్వాలు ప్రచారం చేస్తుంటాయి. అయితే అవయవదానం ప్రాముఖ్యతను తెలియజేయడంతో పాటు తల్లి త్యాగనిరతిని, గొప్పతనాన్ని ఆవిష్కరించిన ఇలాంటి మంచి చిత్రాలను ప్రేక్షకులతో పాటు ప్రభుత్వాలు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకోసం ఈ చిత్రానికి వినోదపు పన్ను మినహాయింపు ఇవ్వాలి" అని అన్నారు.

సీనియర్ నిర్మాత పోకూరి బాబూరావు మాట్లాడుతూ, "మనసుకు హత్తుకునే సినిమా ఇది. సెకండ్ ఆఫ్ హైలైట్" అని పేర్కొనగా, సినిమాను చూస్తున్నంత సేపు ప్రేక్షకులు కథలో, పాత్రలలో లీనమవుతారు అన్న అభిప్రాయాన్ని దర్శకులు భీమనేని శ్రీనివాసరావు, ముప్పలనేని శివ వ్యక్తంచేశారు.

చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, చాలాకాలం తర్వాత ఓ మంచి చిత్రాన్ని చూశామంటూ ప్రేక్షకులు చెబుతుండటం ఎనలేని సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. తల్లి తపన, భావోద్వేగాన్ని ఆవిష్కరించిన ఈ చిత్రంలో మంచి ఎంటర్ టైన్మెంట్ ఉందని అన్నారు. మంచి చిత్రాలు రావడం లేదని కొందరు అంటుంటారని, అయితే ఇలాంటి మంచి చిత్రాలు చూసి, ఆదరించినప్పుడు ఇలాంటి చిత్రాలు తీసేందుకు స్ఫూర్తిదాయకం అవుతుందని అన్నారు. తమ తమ కుటుంబ సభ్యులతో కలసి మహిళలు మరింతగా ఆదరించాల్సిన చిత్రమిదని అన్నారు. చిత్రానికి వచ్చిన మంచి టాక్ తో కలెక్షన్లు మరింతగా పెరుగుతాయని తాము భావిస్తున్నామని చెప్పారు. అలాగే నిర్మాతగా ఓ మంచి చిత్రం తీయాలన్న మా పెద్ద అబ్బాయి అనంత కిశోర్ సంకల్పం, అభిరుచే ఈ చిత్ర నిర్మాణానికి దోహదం చేసిందని అన్నారు.

చిత్ర నిర్మాత ముత్యాల అనంత కిషోర్ మాట్లాడుతూ , తొలి రోజు, మార్నింగ్ షోతోనే చూసి తీరాల్సిన చిత్రమన్న టాక్ రావడంతో ప్రేక్షకుల ఆదరణ పెరుగుతూ వస్తోందని, ఇది మేము తీసిన చిత్రమని చెప్పడం కాకుండా మంచి పాయింట్ తో తీసిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులు మిస్ కావద్దని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

## 'భైరవం' టీజర్ విడుదల

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం ఫస్ట్-లుక్ పోస్టర్‌లు, చార్ట్ బస్టర్ ఫస్ట్ సింగిల్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. విజయ్ కనకమేడల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్‌పై డాక్టర్ జయంతిలాల్ గడా సమర్పణలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు. అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈరోజు ఈ మూవీ టీజర్‌ను లాంచ్ చేశారు మేకర్స్.

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పాత్ర తన కలలో సృష్టించిన వైలెన్స్ వివరిస్తూ, అతని యాక్షన్ ని శ్రీకృష్ణుడితో పోలుస్తూ లేడీ వాయిస్ఓవర్‌తో టీజర్ ప్రారంభమైంది. ఈ కథ వారాహి గుడి, ముగ్గురు స్నేహితులు బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు నారా రోహిత్ చుట్టూ సాగుతుంది. వారు ఒకరి కోసం ఒకరు ఎంతకైనా తెగిస్తారు. ప్రారంభ సన్నివేశాలు శ్రీనివాస్ పాత్ర ఇంటెన్స్ నేచర్ ని హైలైట్ చేయగా, చివర్లో దేవుని ఆశీర్వాదం పొందుతున్నట్లుగా కనిపించడం కథలోని డివైన్ ఎలిమెంట్ ని సూచిస్తోంది.

దర్శకుడు విజయ్ కనకమేడల ఈ పవర్ ఫుల్ టీజర్ ద్వారా సినిమా లీడ్ రోల్స్ సెంటర్ కాన్ఫ్లిక్ట్ ని పరిచయం చేస్తూ, సినిమా ప్రిమైజ్ ని రివిల్ చేశారు. టీజర్ విజువల్ గా అద్భుతంగా ఉంది, శ్రీ సత్యసాయి ఆర్ట్స్ నిర్మాణ విలువలు గ్రాండ్ గా వున్నాయి. హరి కె వేదాంతం ఆకట్టుకునే కెమెరా పనితనం ఆకట్టుకుంది. సంగీత దర్శకుడు శ్రీ చరణ్ పాకాల తన ఇంటెన్స్ స్కోర్‌తో ఎక్స్ పీరియన్స్ ని మరింత ఎలివేట్ చేశారు.వాళ్లతో వర్క్ చేసే అవకాశం ఒక బ్లెసింగ్ గా భావిస్తున్నాను. ఒక మంచి ఎక్స్పీరియన్స్ ఇవ్వాలని చాలా హార్డ్ వర్క్ చేస్తూ ఈ సినిమా చేసాం. తప్పకుండా మీరు ఈ సినిమాని ఎంకరేజ్ చేసి మమ్మల్ని బ్లెస్ చేయాలని కోరుకుంటున్నాను. మా ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి గారు, మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ చరణ్ గారు టెక్నీషియన్స్ అందరికీ థాంక్యూ. ఈ సినిమా అందరికీ మంచి పేరు తీసుకొచ్చి మమ్మల్ని మరో మెట్టు పైకి తీసుకెళ్తుందని కోరుకుంటున్నాను. అతిధి, ఆనంది, దివ్య అద్భుతంగా నటించారు. సినిమాని ప్రేమించే మీ అందరికీ థాంక్యూ వెరీ మచ్. ఇది ఒక మెమరబుల్ మూవీ అవుతుంది' అన్నారు.

హీరో మనోజ్ మంచు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. విజయ్ ఈ కథ చెప్పిన వెంటనే నాకు చాలా నచ్చింది. ఇందులో నా బ్రదర్ రోహిత్, సాయి ఉన్నారని చెప్తే ఇంకా ఎక్సైట్ అయ్యాను. వెంటనే ఒప్పుకున్నాను. డైరెక్టర్ విజయ్ చాలా డెడికేటెడ్ గా ఈ సినిమాని తీశారు. ఆయన హార్డ్ వర్క్ కి నేను పెద్ద ఫ్యాన్ అయిపోయాను. నిర్మతలు రాధా మోహన్ గారికి, శ్రీధర్ గారికి థాంక్యూ సో మచ్. తమ్ముడు సాయి సొంత బ్రదర్ లానే. ఈ సినిమా చూశాను. సాయి పెర్ఫార్మెన్స్ చించి పారేశాడు.

హీరో నారా రోహిత్ మాట్లాడుతూ..

అందరికి నమస్కారం. భైరవం నా కెరియర్లో ఎప్పుడూ చేయని ఒక క్యారెక్టర్. ఇలాంటి క్యారెక్టర్ ని తీసుకొచ్చిన విజయ్ కి థాంక్యూ. సినిమాని నాలుగు నెలల్లో కంప్లీట్ చేయడానికి డైరెక్టర్ విజయ్, ప్రొడ్యూసర్ రాధా మోహన్ గారి సపోర్టే కారణం. మనోజ్ నాకు చిన్నప్పటినుంచి పరిచయం. కానీ ఈ సినిమా మమ్మల్ని మరింత దగ్గర చేసింది. తను నాకు ఒక బ్రదర్. అవసరం ఉన్నప్పుడు ఉంటాడు. ఈ సినిమాతో మా ఇద్దరి బాండింగ్ మరింత పెరిగింది. ఈ సినిమాతో మరో బ్రదర్ సాయి వచ్చారు. సాయితో వర్క్ చేయడం వండర్ఫుల్ జర్నీ. సెట్స్ లో చాలా ఎంజాయ్ చేసాం. ఇది నాకు మోస్ట్ మెమొరబుల్ ఫిలిం. ఈ సినిమా విజయం సాధించి విజయ్ మరెన్నో పెద్ద సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. మీ అందరికీ టీజర్ నచ్చడం ఆనందంగా ఉంది. త్వరలోనే సినిమా మీ ముందుకు వస్తుంది. థియేటర్స్ లో చూసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను' అన్నారు.

డైరెక్టర్ విజయ్ కనకమేడల మాట్లాడుతూ.. మనోజ్ అన్న, సాయి గారు, రోహిత్ గారు నన్ను ఒక సొంత బ్రదర్ లాగా చూసి చాలా సపోర్ట్ చేశారు. వారి సపోర్ట్ తో సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్ చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. వెన్నెల పాట బ్లాక్ బస్టర్ హిట్ అయింది. ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలిచాలా అద్భుతమైన షట్ వర్క్ చేశారు. నిర్మాత రాధ మోహన్ గారు ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాని చాలా గ్రాండ్ గా నిర్మించారు. హరి ఫోటోగ్రఫీ ఈ సినిమాకి చాలా ప్లస్. ఈ సినిమాల్లో పని చేస్తున్న అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇప్పటివరకు రోహిత్ గారిని ఒకలాగా చూసుంటారు ఈ సినిమాలో మరోలా చూస్తారు. ఆయనలోని మాస్ యాక్షన్ బయటికి వచ్చింది. ఈ సినిమా మాస్ యాక్షన్ ఆడియన్స్ కి పండగలా ఉంటుంది. మనోజ్ అన్నతో పని చేస్తే ఎనర్జీ మామూలుగా ఉండదు. ఆయన్ని చూసి ఆడియన్స్ షాక్ అవుతారు. ఇప్పటివరకు సాయి గారు చేసిన సినిమాలు వేరు ఈ సినిమా వేరు. ఈ సినిమాతో సాయి గారు ఒక రేంజ్ లో ఉంటారు. నన్ను కూడా ఒక మెట్టు పైకి తీసుకువెళ్తారు. ముగ్గురు హీరోలతో కలిసి పని చేయడం నాకు చాలా అద్భుతమైన అనుభూతి. నాంది చూసినప్పుడు ఎంత థ్రిల్ ఫీల్ అయ్యారో భైరవం చూసినప్పుడు కూడా అంతే థ్రిల్ ఎమోషన్ ఫీల్ అవుతారు. నాందికి ఎంత పేరు వచ్చిందో ఈ సినిమాతో నాకు అంతకంటే మంచి పేరు వస్తుంది'అన్నారు.

హీరోయిన్ అతిధి శంకర్ మాట్లాడుతూ..

అందరికీ నమస్కారం. తెలుగులో ఇది నా మొదటి సినిమా. ప్లీజ్ సపోర్ట్ చేయండి. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ గారికి, ప్రొడ్యూసర్స్ కి థాంక్యూ. టీమ్ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్' అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ చరణ్ పాకాల మాట్లాడుతూ.. ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. డైరెక్టర్ విజయ్ తో ఇది నాకు మూడో కోలాబరేషన్. ఇందులో 8 పాటలు ఉన్నాయి. ఈ సినిమాకి కాలభైరవ స్తోత్రం కంపోజ్ చేయడం జరిగింది. అది చాలా అద్భుతంగా ఉంటుంది. మనోజ్ గారు రోహిత్ గారు శ్రీనివాస్ గారు అద్భుతంగా పెర్ఫామ్ చేశారు. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను'అన్నారు.

నిర్మాత కేకే రాధా మోహన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మా బ్యానర్ మొదలుపెట్టి 15 ఏళ్ళు అవుతుంది. మాకు ఎంతగానో సపోర్ట్ చేసిన మీడియా మిత్రులకు, ప్రేక్షకులకు అందరికీ ధన్యవాదాలు. ముగ్గురు హీరోలు అనేసరికి నాకు మా డైరెక్టర్ గారికి కొంచెం టెన్షన్ వచ్చింది. అయితే మాకు ఎలాంటి టెన్షన్ ఇవ్వకుండ ఒక ముగ్గురు బ్రదర్స్ లాగా వాళ్లకు వాళ్లే చక్కగా మ్యానేజ్ చేసుకున్నారు. అనుకున్న టైం లో సినిమాని కంప్లీట్ చేయగలిగాం. డైరెక్టర్ గారు చాలా పర్ఫెక్షనిస్ట్ . ఆయన ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాని చాలా అద్భుతంగా తీశారు.శ్రీ చరణ్ గారు ది బెస్ట్ ఆల్బమ్ ఇచ్చారు. సినిమాలో బిజిఎం కూడా చాలా అద్భుతంగా ఉంటుంది. కో ప్రొడ్యూసర్ శ్రీధర్ గారు అన్ని దగ్గరుండి చూసుకున్నారు. బ్రహ్మ కడలి గారు ఎక్స్ట్రార్డినరీ సెట్ వేశారు ఈ సినిమా విజువల్స్ చాలా గ్రాండ్ గా ఉంటాయి. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. సినిమాని అందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను' అన్నారు.

కో ప్రొడ్యూసర్ శ్రీధర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం సినిమా చాలా బాగా వచ్చింది.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan